నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శుక్రవారం 17 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 17, 2023 | SANGAREDDY | పేజీలు : 12 PAGES




నర్సాపూర్ సభలో వేదికపై మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్, పక్కన అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**పిల్లుట్ల కాల్వ పూర్తయితే.. కాళేశ్వరం నీళ్లు వస్తాయి..**

- సాగునీరు తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటా
- కాంగ్రెస్ హయాంలో మంజీరా, హల్దీవాగులు ఎట్లుండే..
- చెక్‌డ్యామ్‌లు కట్టొద్దని అప్పడు బ్యాన్ చేసింఢ్రు
- నేడు జీవనదుల్లా మంజీరా, హల్దీ వాగులు
- ఎండాకాలంలోనూ మత్తళ్లు దుంకుతున్న చెక్‌డ్యామ్‌లు

# నర్సాపూర్‌ను వజ్రపు తునక చేస్తా

**సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి**

**మదన్‌రెడ్డికి సముచిత స్థానం కల్పిస్తాం**

- ఇద్దరు కలిసి నర్సాపూర్‌ను మరింత అభివృద్ధి చేస్తారు..
- నర్సాపూర్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

-లోపలి పేజీల్లో..



సభలో సీఎం కేసీఆర్‌తో మంత్రి హరీశ్‌రావు ముచ్చట్లు..





గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రజాఆశీర్వాద సభకు హాజరైన అశేష జనం

**'నర్సాపూర్ నియోజకవర్గంలో మీరంతా కష్టపడేటోళ్లు ఉన్నరు.** రైతులు మంచి పంటలు పండించే టోళ్లు ఉన్నరు. ఈ నియోజకవర్గాన్ని వజ్రపు తునకలెక్క తయారుజేస్తా. పిల్లుట్ల కాల్వ పూర్తయితే నేనే వచ్చి కొబ్బరికాయ కొట్టి, సాగునీళ్లు తెస్తా. ఆ బాధ్యతా నేనే తీసుకుంటా.. కాంగ్రెస్ హయాంలో మంజీరా, హల్దీవాగులు ఎట్లుండె.. ఆనాడు మంజీరా, హల్దీ వాగులపై చెక్‌డ్యామ్‌లు కట్టొద్దు అని బ్యాన్ చేసింఢ్రు. మేము రెండు నదుల మీద 14 చెక్‌డ్యామ్‌లు కట్టినం. ఈ నదులు జీవ నదుల్లా ఉన్నాయి. హల్దీవాగులో కాళేశ్వరం నీళ్లు పోసి పంటల సమయంలో మత్తళ్లు దుంకి స్తున్నాం. దీంతో బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయి. ఆ రోజుల్లో కరెంట్ ఎట్లుండె.. బావుల వద్దకు రైతులు పోతే పాములు, తేళ్లు కరిసి కొంతమంది, కరెంట్ షాక్‌లతో మరి కొంత మంది రైతులు చనిపోయింఢ్రు.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నాణ్యమైన 24 గంటల కరెంట్ ఇస్తున్నది. దీంతో రైతులకు కరెంట్ రంది తీరింది. రైతులకు సాలత్ అయ్యింది'.. అని నర్సాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు.

- సిద్దిపేట, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ మెదక్/ నర్సాపూర్

**కర్ణాటకలో సెల్‌ఫోన్ చార్జింగ్ పెట్టుకునేందుకు కూడా కరెంటు లేదు**

- కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులు, జనం మోసపోవడం ఖాయం
- అన్ని వర్గాలకు మంచి చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మరువద్దు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును గెలిపించాలి
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- జహీరాబాద్ పట్టణంలో కుల, మత సంఘాల పెద్దలతో సమావేశం
- న్యాల్‌కల్, కోహీర్ మండలాల్లో ప్రచారం, రోడ్ షోలో పాల్గొన్న మంత్రి

12

# కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

**కర్ణాటకలో కాంగ్రెస్ ఐదు గ్యారంటీలు ఐదునెలలైనా అమలు కావడం లేదు..**



కోహీర్ రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

# కాంగ్రెస్‌లో కల్లోలం.. బీజేపీ ఆగమాగం

- సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్, బీజేపీకి గట్టి షాక్
- బీఆర్‌ఎస్‌లో చేరిన పీసీసీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్
- బీజేపీ రాష్ట్ర నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, శ్రీకాంత్‌గౌడ్ సైతం గులాబీ గూటికి
- నర్సాపూర్ సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిక

8



సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న గాలి అనిల్ కుమార్